ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:21.08.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పోలాండ్, ఉక్రెయిన్ లలో 3 రోజుల పర్యటనకై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం బయల్దేరి వెళ్లారు.
2. తీవ్రవాదం,తీవ్రవాద ప్రచారానికి ఇంటర్నెట్ దుర్వినియోగం ద్వారా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు సమిష్టిగా, ప్రాంతీయ స్థాయిలోనూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని మన దేశంలో యూరోపియన్ యూనియన్ రాయబారి హేర్వే డెల్ఫిన్ అన్నారు.
3. శ్రీలంకలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు శ్రీలంక పొడుజన పేరమున (SLPP) పార్టీకి చెందిన అనేకమంది పార్లమెంట్ సభ్యులు కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడానికి నిన్న కొలొంబోలో ప్రత్యేక చర్చలు జరిపారు.
4. ఇరాన్ లో పాకిస్థాన్ షియా తీర్థయాత్రికులను తీసుకెళ్తున్న ఒక బస్సు ప్రమాద ఘటనలో సుమారు 28 మంది చనిపోయారు.

**PM - POLAND UKRAINE VISIT :** పోలాండ్, ఉక్రెయిన్ లలో 3 రోజుల పర్యటనకై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ.. మధ్యయూరోప్ లో పోలాండ్ కి కీలక ఆర్థిక భాగస్వామిగా ఉందని అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ పోలాండ్ లకు ప్రజాస్వామ్యం పై ఉన్న పరస్పర నిబద్ధత రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ప్రధానమంత్రి తెలిపారు . ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలకు 70 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తాను పోలాండ్ పర్యటనకు వెళుతున్నానని అన్నారు . పోలాండ్ తో భాగస్వామ్యం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తన మిత్రుడు ప్రధానమంత్రి డోనాల్డ్ టస్క్ అధ్యక్షుడు ఆండ్రేజ్ డూడలను కలుసుకోవడానికి ఎదురుచూస్తున్నానని నరేంద్ర మోదీ చెప్పారు. అలాగే పోలాండ్ లోని భారతీయ కమ్యూనిటీ సభ్యులతో కూడా చర్చిస్తానని ఈయన తెలిపారు. కాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు ఒలాదిమీర్ జలెన్స్ కి ఆహ్వానం మేరకు తాను ఉక్రెయిన్ పర్యటనకు వెళుతున్నానని ప్రధానమంత్రి నరేంద్ర మో దీ తెలిపారు . ఉక్రెయిన్ లో భారత ప్రధాన మంత్రి ఒకరు పర్యటించడం ఇదే తొలిసారి. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సహకారం, ఉక్రెయిన్ లో

జరుగుతున్న పరిస్థితులకు శాంతియుత పరిష్కారాలను కనుగొనడం కోసం అధ్యక్షుడు జెలెన్ స్కీతో మాట్లాడడానికి తాను ఎదురు చూస్తున్నానని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా చెప్పారు. **(NSD)**

**INDIA-EU CONFERENCE :** తీవ్రవాదం, తీవ్రవాద ప్రచారానికి ఇంటర్నెట్ దుర్వినియోగం నుంచి ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు సంయుక్తంగానూ, ప్రాంతీయ స్థాయిలోనూ కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని మన దేశంలో యూరోపియన్ యూనియన్ రాయబారి హెర్వే డెల్ఫిన్ అన్నారు. ఈ రోజు కొత్త ఢిల్లీలో ప్రారంభమైన భారత్-ఐరోపా సమాఖ్య ల ట్రాక్ 1.5 కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ.. తీవ్రవాద నిర్మూలనకు, ఆన్ లైన్ లో తీవ్రవాద ప్రచారాన్ని అరికట్టడానికి యూరోపియన్ యూనియన్ ఎంతో కాలం నుంచి కృషి చేస్తోందని.. ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో గట్టి అనుభవం కలిగి ఉందన్నారు. కాగా భారత్-ఐరోపా సమాఖ్య సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రాంతీయ సదస్సులో ఆన్ లైన్ మోసాలు, అంతర్జాతీయ ఆన్ లైన్ తీవ్రవాదం, ఉగ్రవాద కార్యకలాపాలను ఎదుర్కొనే విధానాలపై చర్చిస్తున్నారు. భారత విదేశ వ్యవహారాల శాఖ, ఐరోపా సమాఖ్యకు చెందిన అధికారులు, గ్లోబల్ కౌంటర్ టెర్రరిజం కౌన్సిల్ తో కలిసి ఇండో-పసిఫిక్ ప్రణాళికకు అనుగుణంగా ఆన్ లైన్ మాధ్యమంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక చర్చ జరుపుతున్నారు. గతంలో డ్రోన్ టెర్రరిజం, సైబర్ సెక్యూరిటీ, మిస్ ఇన్ఫర్మేషన్, డిస్ ఇన్ఫర్మేషన్ అంశాలపై జరిగిన చర్చకు కొనసాగింపుగా ఈ సదస్సు జరుగుతోంది. **NSD**

**VP-INDIA AFRICA CONCLAVE :** న్యూఢిల్లీలో ఈరోజు జరిగే 19వ CII భారత్-ఆఫ్రికా బిజినెస్ కాంక్లేవ్ ప్రారంభ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ఖర్ ప్రసంగి స్తారు. క్రియేటింగ్ వన్ ఫ్యూచర్ అనే ఇతివృత్తంతో మూడు రోజుల పాటు సమావేశాలు జరుగుతాయి . వాణిజ్యం , పెట్టుబడి, మౌలిక సదుపాయాలు , ఆరోగ్య సంరక్షణ, శాస్త్ర సాంకేతికత వంటి అంశాలపై ఈ కార్యక్రమంలో చర్చి స్తారు. 47 ఆఫ్రికన్ దేశాలు సహా మొత్తం అరవై ఐదు దేశాల నుండి 11 వందల మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. **(NSD)**

**IRAN - PILGRIMS DEATH :** ఇరాన్ లో పాకిస్థాన్ షియా తీర్థయాత్రికులను తీసుకెళ్తున్న ఒక బస్సు ప్రమాదంలో 28 మంది చనిపోయారు. మహ్మద్ ప్రవక్త మనువడు ఇమామ్ హుస్సేన్ ప్రాణత్యాగం చేసిన తర్వాత 40 రోజుల దినం అర్బియాన్ ప్రార్థనలకు వెళ్తున్న 51 మంది ఈ బస్సులో ఉన్నారు. సెంట్రల్ ఇరాన్ లో ఈ ఘటన జరిగింది. ఈ వార్షిక తీర్థయాత్రలో దాదాపు 20 లక్షల మంది షియా ముస్లింలు పాల్గొంటున్నారు. మరొక ఘటనలో ఈ తెల్లవారుజామున బలూచిస్థాన్ ప్రావిన్స్ లోని సిస్టాన్ లో జరిగిన

బస్సు ప్రమాదంలో 6 చనిపోయారు. 18 మంది గాయపడ్డారు. ఇరాన్ లో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘున, సురక్షితం లేని వాహనాల కారణంగా, గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య ప్రతిస్పందన కొరత కాలంగా ఏడాదికి 17 వేల మంది చనిపోతున్నారు. **(NSD)**

**JAMMU ELECTION:** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే జమ్మూ కాశ్మీర్ లో బీజేపీ తరుఫున ఎన్నికల ఇన్ చార్జిలుగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూ కశ్మీర్‌లో మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. సెప్టెంబర్ 18న తొలి దశ , 25న రెండోదశ, అక్టోబర్ ఒకటిన మూడో దశ ఎన్నికలు జరుగనుండగా.. అక్టోబర్ 4న ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తారు.**(DESK)**

**SRILANKA-POLLS :** శ్రీలంకలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో అధ్యక్షుడు రణీల్ విక్రమ్ సింగేకు మద్దతు తెలిపిన శ్రీలంక పొడుజన పేరమున (SLPP) ప్రతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ సభ్యులు కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడానికి నిన్న కొలొంబోలో ప్రత్యేక చర్చలు జరిపారు. 100 మందికిపైగా SLPP పార్లమెంట్ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి దినేష్ గుణవర్ధనే, ప్రభుత్వ ప్రధాన విప్, మంత్రి ప్రసన్న రణతుంగ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ నూతన పార్టీకి అనేకపేర్లను సూచించినప్పటికి రాజ్యాంగం ప్రకారం, కొత్త రాజకీయ పార్టీ పేరు విషయంలో నిర్ణయం తీసుకోవాలని ఈ సమావేశంలో భావించారు. కాగా SLPP అధ్యక్ష అభ్యర్థి నమల్ రాజపక్సా ఈ మధ్యాహ్నం అనిరుద్ధపురాలో తన తొలి ఎన్నికల ర్యాలీ ప్రారంభిస్తున్నారు. **(NSD)**

**ISRAELI FORCES-GAZA OPERATION :** గాజాలో రాత్రిపూట నిర్వహించిన సైనిక చర్యల్లో 6 బందీల మృతదేహాలను ఇజ్రాయెలీ దళాలు స్వాధీనం చేసుకున్నాయి . ఈ భారీ నష్టానికి ఆవేదన చెందుతున్నట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతున్యాహు తెలిపారు . ఇజ్రాయెల్, హమాస్ మధ్య తాజా కాల్పుల విరమణ చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నష్టం జరిగింది. బందీల మృతదేహాలను వెలికితీసేందుకు ఇజ్రాయెల్ రక్షణ దళాలు హమాస్ సొరంగాల్లోకి ప్రవేశించాయని రక్షణ మంత్రి యోవ్ గల్లంట్ తెలిపారు. ఆరుగురు ఇజ్రాయెల్ జాతీయుల మరణాలు ఇజ్రాయెల్ ప్రజల్లో తీవ్ర దుఃఖా నికి, ఆగ్రహానికి కారణమైందని సంబంధింత వర్గాలు తెలిపాయి. **(NSD)**

**KERALA-RAIN :** కేరళలో భారీ నుంచి అతి భారీ వర్షాల సూచన నేపథ్యంలో భారత వాతావరణ శాఖ రాష్ట్రంలోని పతనం తిట్టా, కొట్టాయాం, ఇడుక్కి, మలప్పురం, కోజీకోడ్, వయనాడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ను జారీ చేసింది. మత్స్యకారులు వేటకు సముద్రంలోనికి వెళ్లొద్దని హెచ్చరించింది. అలాగే కేరళ, లక్షద్వీప్ వెలుపల తీరం వెంబడి ఇదే వాతావరణంతో పాటు గంటకు 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇలా ఉండగా నదీ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో నీటిమట్టాలను సర్దుబాటు చేయడానికి ముజియార్ డ్యామ్, మనియార్ బ్యారేజీలలోని నీటిని దిగువకు విడుదలచేస్తామని పతనంతిట్టా జిల్లా అధికారులు తెలిపారు. అలాగే కుక్కత్తార్, పంపా నదీ తీరాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. **(NSD)**

**PUNE-FIRE BREAK OUT :** పూణే పింప్రి చించ్వాడ్‌లోని పలు దుకాణాల్లో ఈ తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. అగ్నిమాపక శాఖ పరిస్థితి ని అదుపులోకి తీసుకువచ్చింది. అయితే ఇప్పటి వరకు , అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. మంటలను పూర్తిగా అదుపు చేసేందుకు, సమీప ప్రాంతాలకు వ్యాపించకుండా నిరోధించేందుకు అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. **(NSD)**

**GOVT - LATERAL ENTRY :** సరాసరి నియామకాలు లేటరల్ ఎంట్రీకి సంబంధించిన ప్రకటనను కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు UPSC రద్దు చేసుకుంది . పరీక్ష లేకుండా సరాసరి నియామకాలు చేపట్టేందుకు UPSC విడుదల చేసిన ఈ ప్రకటనను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కో రడంతో UPSC ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర సిబ్బంది కేంద్ర వ్యవహారాల, శిక్షణ శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ , UPSC చైర్మన్ ప్రీతి సూదన్ కు ఇందుకు సంబంధించి ఒక లేఖ వ్రాశారు. లేటరల్ ఎంట్రీగా పిలిచే ఈ ప్రక్రియ ముఖ్యంగా రిజర్వేషన్ల అంశాన్ని దృష్టిలో పెట్టుకొని , సామాజిక న్యాయం , సమానత్వ లక్ష్యాలకు అనుగుణంగా అనుసంధానం చేయాలన్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బలమైన విశ్వాసమని డా క్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖల్లో కార్యదర్శులు, డైరెక్టర్లు, ఉప కార్యదర్శుల సంబంధించి 45 పోస్టులను భర్తీ చేసేందుకు UPSC ప్రకటన జారీ చేసి న సంగతి తెలిసిందే. UPSC నిర్ణయానికి స్పందిస్తూ.... లేటరల్ ఎంట్రీ పద్ధతిని రిజర్వేషన్లతో అనుసంధానం చేయాలన్న నిర్ణయం ప్రధానమంత్రి నరేంద్ర మో దీకి సామాజిక న్యాయం పట్ల కల నిబద్ధతకు నిదర్శనమని సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. **(NSD)**

**PM-DEPARTURE STATEMENT :** Prime Minister Narendra Modi has said that Poland is a key economic partner in Central Europe. He said, India and Poland mutual commitment to democracy and pluralism

further reinforces relationship between the two nations. The Prime Minister departed to Poland this morning. In his departure statement ahead of his official visit to Poland and Ukraine, the Prime Minister said, his visit to Poland comes as both the countries mark 70 years of their diplomatic relations. The Prime Minister said, he is looking forward to meeting his friend Prime Minister Donald Tusk and President Andrzej Duda to further advance partnership. He said, he will also engage with the members of the vibrant Indian community in Poland. The Prime Minister said, he will be visiting Ukraine at the invitation of President Volodymyr Zelenskyy and this is the first-ever visit by an Indian Prime Minister to Ukraine. He said he is look forward to the opportunity to build upon earlier conversations with President Zelenskyy on strengthening bilateral cooperation and share perspectives on peaceful resolution of the ongoing Ukraine conflict. He expressed hope for an early return of peace and stability in the region. He said, he is confident that the visit will serve as a natural continuation of extensive contacts with the two countries and help create the foundation for stronger and more vibrant relations in the years ahead. DF DF

**KERALA-RAIN :** IMD has issued Orange alert in six districts of Kerala today, indicating isolated heavy to very heavy rainfall. Orange alert has been issued in Pathanamthitta, Kottayam, Idukki, Malappuram, Kozhikode and Wayanad districts. The Weather Department has asked fishemen not to venture into the sea, as squally weather with windspeed reaching up to 55 kmph is likely to prevail along and off the coast of Kerala and Lakshadweep. Meanwhile, the district authorities in Pathanamthitta said water from Muzhiyar dam and Maniyar barrage is likely to be released to adjust the water level, following heavy rain in the catchment areas. Those living along the banks of Kakkattar and Pampa have been asked to remain alert.

**SRILANKA-POLLS :** In Sri Lanka, a special discussion regarding the creation of a new political party for the parliamentarians representing the Sri Lanka Podujana Peramuna (SLPP), who have expressed support to President Ranil Wickremesinghe at the upcoming Presidential poll was held in Colombo yesterday. Over 100 SLPP MPs, who have expressed support to President Ranil Wickremesinghe at the forthcoming Presidential Election, participated in this meeting chaired by Prime Minister Dinesh Gunawardena and Chief Government Whip and Minister Prasanna Ranatunga. Several names have been proposed for the new political party. Further, the Parliamentarians decided to act according to the constitution for the new political party. Meanwhile, Presidential candidate of SLPP Namal Rajapaksa is commencing his campaign with an inaugural rally in Anuradhapura later today afternoon

**HARYANA-BHARAT BANDH:** The Bharat Bandh called by Reservation Bachao Sangharsh Samiti to protest the Supreme Court's recent ruling on Scheduled Caste (SC) and Scheduled Tribe (ST) reservations failed to get response in Haryana and Chandigarh. As per reports, no impact of Bharat Bandh was seen in Jind, Rewari, Ambala, Sirsa, Rohtak, Kathal, Panipat, Kurukshetra, Karnal and UT Chandigarh. The markets are open and vehicles are plying on roads as usual. Educational institutions, government offices, banks, and petrol pumps are working as usual. There is no impact on essential services such as medical care, drinking water, public transport, rail services, etc. The State government has made adequate security arrangements to maintain law and order in view of the Bharat Bandh call.

**IRAN - PILGRIMS DEATH :** A bus carrying Shiite pilgrims from Pakistan to Iraq crashed in central Iran, killing at least 28 people last night. The bus had 51 pilgrims for Arbaeen, a significant Shiite observance commemorating the 40th day after the martyrdom of Imam Hussein. About two million Shia Muslim pilgrims are currently taking part in the annual pilgrimage, which spans about 80km from Najaf to Karbala in Iraq. In a separate incident early today, a bus crash in Sistan and Baluchestan province resulted in six fatalities and 18 injuries. Iran's road safety issues are well-documented, with the country experiencing approximately 17,000 traffic fatalities annually due to poor adherence to

traffic laws, unsafe vehicles, and insufficient emergency response in rural areas.

**INDIA-EU CONFERENCE :** Ambassador of the European Union to India Hervé Delphin has called on for a joint and regional effort to tackle the challenges posed by terrorism and exploration of internet for extremist propaganda. Addressing the gathering at EU-India conference in New Delhi today, Mr Delphin highlighted that EU has a longstanding commitment and substantial experience in addressing the challenges posed by extremist and terrorist content online. He noted that the online network can reflect both the bright and dark sides of human activities. The European Union, in collaboration with Global Counter-Terrorism Council and Ministry of External Affairs has organized a two-day EU-India Track 1.5 Conference on combating terrorist content online. This regional conference aims to address the multifaceted challenges posed by violent extremism in the digital sphere. It seeks to enhance counter-terrorism dialogues and partnerships in the region, consistent with the EU's Indo-Pacific Strategy, which foresees a deeper and stronger engagement with partners that share common goals and face common challenges. The meeting will delve into topics such as the current context regarding processes of radicalization in online spaces, especially on smaller and decentralized platforms. It will bring together experts, policymakers, academia and law enforcement officials from South Asia and Europe, who are at the forefront of the fight against digital extremism.

**GOVT - LATERAL ENTRY :**Union Public Service Commission (UPSC) has cancelled the advertisement related to lateral entry in the bureaucracy following the directions from the Department of Personnel and Training. Earlier yesterday, the government asked the UPSC to cancel the advertisement related to lateral entry in the bureaucracy. This comes a few days after UPSC issued an advertisement to appoint 45 Joint Secretaries, Directors, and Deputy Secretaries in Central Ministries, which was questioned by the opposition parties. Union Minister for the Department of Personnel and Training, Dr. Jitendra Singh, has written a letter to UPSC Chairman Preeti Sudan, saying that Prime Minister Narendra Modi is of the firm belief that the process of lateral entry must be aligned with the principles of equity and social justice enshrined in the Constitution, particularly concerning the provisions of reservation. The Minister said that for the Prime Minister, reservation in public employment is a cornerstone of the government's social justice framework, aimed at addressing historical injustices and promoting inclusivity. Dr. Singh said it is important that the constitutional mandate towards social justice is upheld so that deserving candidates from marginalized communities get their rightful representation in government services. He added that since lateral entry positions have been treated as specialized and designated as single-cadre posts, there has been no provision for reservation in these appointments, and this aspect needs to be reviewed and reformed in the context of Mr. Modi's focus on ensuring social justice. In his letter, Dr. Singh highlighted that lateral entry was endorsed by the Second Administrative Reforms Commission chaired by Veerappa Moily in 2005. The recommendations of the Sixth Pay Commission in 2013 were also in the same direction. The Minister, however, added that both before and after that, there have been many high-profile cases of lateral entrants. He also said that during previous governments, posts as important as that of Secretary in various ministries and leadership of UIDAI were given to lateral entrants without following any process of reservations. Responding on the issue, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that the decision to align lateral entry with principles of reservation shows Prime Minister Narendra Modi's commitment to social justice. Mr Vaishnaw said that the Prime Minister always believed in social justice and his programmes have advanced the welfare of the weakest sections of the society. Minister also said, during the UPA government principles of reservation were not taken into consideration.